అభివృద్ధి పథం

- 13వ వార్డులో రూ 28.53 కోట్లతో పనులు
- మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం

వార్డు వాచ్



రామకృష్ణాపురంలో గెడ్డపై నిర్మించిన కల్వర్టు



ఆరిలోవ కాలనీలో యూపీహెచ్‌సీ

ఆరిలోవ: గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధి మాట ఎరగని తూర్పు నియోజకవర్గం ప్రస్తుతం ఆ దిశగా పరుగులు పెడుతోంది. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మౌలిక సదుపాయాల కల్పన చురుగ్గా సాగుతోంది. గత టీడీపీ హయాంలో అభివృద్ధి చేపట్టలేదు సరికదా.. ప్రజలకు మరిన్ని అసౌకర్యాలు తెచ్చిపెట్టింది. కార్పొరేషన్ ఎన్నికలు జరిగిన అనంతరం విశాఖ నగరంలో అభివృద్ధికి బాటలు పడ్డాయి. ఇందుకు 13వ వార్డులో జరిగిన పనులే నిదర్శనం. 2021 నుంచి జీవీఎంసీ 13వ వార్డులో రోడ్లు, కాలువల నిర్మాణం, గెడ్డల ఆధునికీకరణ, రక్షణ గోడలు, కల్వర్టుల నిర్మాణం, ప్రజలకు చేరువలో అర్బన్ హెల్త్ సెంటర్లు(యూపీహెచ్‌సీలు), సామాజిక భవనాలు తదితర వాటిని నిర్మించి ప్రజల అవసరాలను తీర్చారు. వార్డుల్లో ఆయా అభివృద్ధి పనులను రూ.28.53 కోట్ల జీవీఎంసీ నిధులతో చేపట్టారు. గతంలో ఈ వార్డులో ప్రభుత్వం ఇన్ని నిధులు ఖర్చుచేసి అభివృద్ధి పనులు చేపట్టిన దాఖలాలు లేవు.

మూడు ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు

వార్డులో మూడు చోట్ల ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేశారు. ప్రతి జిమ్ వద్ద రూ.5 లక్షల నిధులతో పరికరాలు సమకూర్చారు. ఈ జిమ్‌లు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో స్థానికులతో కళకళలాడుతున్నాయి.

రెండు యూపీహెచ్‌సీలు

వార్డులో రెండు చోట్ల వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు నిర్మించారు. శ్రీకృష్ణాపురం, ఆరిలోవ కాలనీ ఆఖరి బస్ స్టాప్ వద్ద వాటిని నిర్మించారు. ఒక్కో యూపీహెచ్‌సీకి రూ.1.20 కోట్ల నిధులు వెచ్చించారు. వాటిలో అన్ని రకాల వైద్య పరీక్షలు చేయడంతో పాటు ఉచితంగా మందులు అందిస్తున్నారు. ఈ కేంద్రాల్లో 10 పడకలు, ఏడుగురు వైద్య సిబ్బంది చొప్పున అందుబాటులో ఉంటున్నారు.



ముడసర్లోవ రిజర్వాయరు చుట్టూ నిర్మించిన రక్షణ గోడ

రూ.9 కోట్లతో రక్షణ గోడ

ముడసర్లోవ రిజర్వాయరు, పరిసర ప్రాంతాలలో జీవీఎంసీకి చెందిన స్థలాల రక్షణ కోసం రూ.9 కోట్లతో గోడను నిర్మించారు. దీంతో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా అధికారుల సంరక్షణలో ఉన్నాయి. అంతే కాకుండా రిజర్వాయర్‌లో ఎవరూ దిగకుండా రక్షణగా ఈ గోడ ఉపయోగపడుతోంది.

ముంపు సమస్యకు చెక్

13వ వార్డు రామకృష్ణాపురంలో క్వారీ చెరువు నుంచి ముడసర్లోవ రిజర్వాయరు వరకు ఒకటిన్నర కిలోమీటర్ల మేర పొడవైన గెడ్డ ఉంది. దీన్ని రూ.9.50 కోట్ల నిధులతో ఆధునికీకరించారు. గెడ్డ అడుగు భాగంలో సిమెంట్ కాంక్రీట్ వేసి ఇరువైపులా రక్షణ గోడలు నిర్మించారు. ఈ గెడ్డ నిర్మాణం చేపట్టక ముందు భారీ వర్షాలు కురిసేటప్పుడు కంబాలకొండల నుంచి క్వారీ చెరువులోకి చేరిన వరద నీరు కిందకు పోవడానికి సరైన మార్గం లేకపోవడంతో రామకృష్ణాపురాన్ని ముంచేత్తేది. గెడ్డ ఆధునికీకరణతో ఇప్పుడు ఆ నీరు నేరుగా ముడసర్లోవ రిజర్వాయరులోకి చేరుతోంది. దీంతో ముంపు సమస్యకు పరిష్కారం లభించింది.

రోడ్లు, కాలువలు

వార్డులో రోడ్లు, కాలువలతో పాటు శ్మశానవాటికలు, సామాజిక భవనాలు, నాడు–నేడు కింద పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించారు. కాలువల్లో పూడిక తొలగింపు, గెడ్డలకు రక్షణ గోడల నిర్మాణం, ముడసర్లోవ పార్కులో పిల్లలకు ఆట పరికరాలు సమకూర్చారు.

13వ వార్డులో అభివృద్ధి ఇలా..

రెండు చోట్ల యూపీహెచ్‌సీలు	రూ.2.40 కోట్లు
రోడ్ల నిర్మాణం, మరమ్మతులు	రూ 2.95 కోట్లు
కుళాయిలు	రూ.0.30 కోట్లు
ఓపెన్ జిమ్‌లు	రూ.0.15 కోట్లు
గెడ్డ ఆధునికీకరణ	రూ.1.82 కోట్లు
ముడసర్లోవ పార్కులో ఆట పరికరాలు	రూ.0.23 కోట్లు
సామాజిక భవనం, కల్యాణ మండపం	రూ.0.25 కోట్లు
శ్మశానవాటిక నిర్మాణం	రూ.0.50 కోట్లు
ముడసర్లోవ వద్ద రక్షణ గోడ	రూ.9 కోట్లు
నాడు-నేడు(పాఠశాలల పనులు)	రూ.0.89 కోట్లు

రూ.కోట్ల నిధులతో పనులు చేశాం..



జీవీఎంసీ 13వ వార్డులో కొన్ని కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాం. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడంతో వార్డులోని అన్ని ప్రాంతాల్లోనూ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చాం. ఇంత వరకు అభివృద్ధి పనులకు రూ.28.53 కోట్లు వెచ్చించాం. గతంలో టీడీపీ పాలకులు ఈ ప్రాంతాన్ని పట్టించుకోకుండా వదిలేశారు. భవిష్యత్‌లో వార్డును మరింత అభివృద్ధి చేస్తాం. – కెల్ల సునీత, 13వ వార్డు కార్పొరేటర్

గ్రామంలో వరద సమస్య తీరింది



వర్షాల సమయంలో రామకృష్ణాపురంలో వరద ముంచేత్తేది. ఇక్కడ గెడ్డ పొంగిపోయి ఇళ్లలోకి నీరు చేరిపోయేది. ఈ సమస్య గురించి గ్రామస్తులమంతా కలసి మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, కార్పొరేటర్ కెల్ల సునీతకు వివరించాం. వారు జీవీఎంసీ అధికారులతో చర్చించి రూ.35 లక్షలతో కల్వర్టు నిర్మించడంతో పాటు సుమారు కిలోమీటరు పొడవు గెడ్డను రూ.9 కోట్లు నిధులు ఖర్చు చేసి ఆధునికీకరించారు. దీంతో గ్రామంలో వరద సమస్య పోయింది. ఎంత వర్షం కురిసినా నీరు నిలిచిపోవడం లేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే మా సమస్య పరిష్కారమైంది. – వంకర బాబూరావు, గ్రామాధ్యక్షుడు, రామకృష్ణాపురం, 13వ వార్డు

క్లుప్తంగా

'బాలామృతం'తో చిన్నారుల ఆరోగ్యం



పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

మద్దిలపాలెం : బాలల ఎదుగుదల, ఆరోగ్యానికి అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే బాలామృతం ఎంతో దోహదపడుతుందని అంగన్‌వాడీ కార్యకర్తలు ఈర్ల దేవి, మాధవి తెలిపారు. మద్దిలపాలెం-4 అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం బాలల ఎదుగుదలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రం సహాయకురాలు కనకదుర్గ, తదితరులు పాల్గొన్నారు.

గ్లకోమాపై అవగాహన

ఆరిలోవ: ప్రపంచ గ్లకోమా దినోత్సవంలో భాగంగా ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం ఎల్వీపీ ఆస్పత్రిలో గ్లకోమాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ దివ్య మాట్లాడుతూ కొన్ని రకాల కంటి వ్యాధులు స్టెరాయిడ్స్ వాడకం వల్ల వస్తాయన్నారు. కంటి వ్యాధులు నివారణకు వాడుతున్న చుక్కల మందులు, ఆయింట్‌మెంట్లు, మాత్రలు, ఇంజక్షన్లలో స్టెరాయిడ్స్ ఉంటాయన్నారు. గ్లకోమా వ్యాధిని ముందుగా గుర్తించి తగిన చికిత్స అందిస్తే ఫలితం ఉంటుందన్నారు. స్టెరాయిడ్స్ కంటి శుక్లాలపై ప్రభావం చూపుతుందన్నారు. ప్రతి ఒక్కరికీ గ్లకోమాపై అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు.

400 ఎంపీ సీట్ల సాధనే లక్ష్యం



మాట్లాడుతున్న ఎంపీ జీవీఎల్

ఎంవీపీకాలనీ: దేశంలో 400 ఎంపీ సీట్లు సాధించడమే ఎన్‌డీఏ కూటమి లక్ష్యమని బీజేపీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు అన్నారు. లాసన్స్ బే కాలనీలోని బీజేపీ నగర కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏపీలో 20 ఎంపీ సీట్లు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదల కానున్న నేపథ్యంలో నాలుగు రోజుల పాటు ప్రధాని మోదీ దక్షిణ భారత దేశంలో పర్యటిస్తారన్నారు. రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమి ఆధ్వర్యంలో ఈ నెల 17న జరగనున్న సభలో ఆయన పాల్గొంటారని చెప్పారు. విశాఖ నుంచి ఎంపీగా పోటీ చేయనున్నారా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ అధిష్టానం ఆదేశాల మేరకే పోటీ ఉంటుందన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

పీఎం పాలెం : పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రుషికొండ మొహరం హాస్టల్‌లో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించి పీఎం పాలెం పోలీస్ స్టేషన్ సీఐ వై.రామకృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటకు చెందిన టీవీఎస్ షోరూమ్ యజమాని కాసిన రమేష్ కుమారుడు కాసిన జస్వంత్ (19) రుషికొండలోని మొహరం హాస్టల్‌లో వుంటూ గీతం ఇంజినీరింగ్ కళాశాలలో ఈసీఈ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం సాయంత్రం 7 గంటలకు జస్వంత్ రూమ్మేట్ మధన్ రూముకు వచ్చేసరికి డోర్ లాక్ చేసి ఉంది. మారుతాళంతో డోర్ ఓపెన్ చేయగా జస్వంత్ బెడ్‌షీట్‌తో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని కనిపించాడు. వెంటనే అతని స్నేహితులు కిందకు దించి గీతం ఆస్పత్రికి తరలించగా అప్పటికే మరణించినట్టు వైద్యులు నిర్ధారించారు. అయితే... జస్వంత్‌కు ఫిట్స్ రావడంతో ఆస్పత్రికి తరలించామని తల్లిదండ్రులకు హాస్టల్ వార్డెన్ ఫోనులో తెలియజేయడం గమనార్హం. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. మృతుని తండ్రి రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

గాయత్రీ విద్యా పరిషత్ స్నాతకోత్సవం రేపు

ఎంవీపీ కాలనీ: గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ, పీజీ కళాశాల స్నాతకోత్సవం శనివారం నిర్వహించనున్నట్టు ఆ కళాశాల ఉపాధ్యక్షుడు డి.దక్షిణామూర్తి తెలిపారు. ఎంవీపీ కాలనీలోని కళాశాల ప్రాంగణంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 2021 రిలీవింగ్ బ్యాచ్‌కు చెందిన 263 మంది పీజీ, 875 మంది యూజీ విద్యార్థులతో పాటు 2022 రిలీవింగ్ బ్యాచ్‌కు చెందిన 305 మంది యూజీ, 901 మంది పీజీ విద్యార్థులకు పట్టాలు అందజేస్తామన్నారు. రుషికొండలోని కళాశాల క్యాంపస్‌లో 16వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆచార్య ప్రగడ రాజగణపతి, కళాశాల ప్రిన్సిపాల్ రజని, తదితరులు పాల్గొన్నారు.

ఏయూ అభివృద్ధిపై హర్షం



వీసీతో కామేష్ చాడ

ఏయూ క్యాంపస్: పాశ్చాత్య సాంకేతిక విశ్వవిద్యాలయాలతో సమానంగా ఏయూ ప్రగతి సాధిస్తోందని లండన్‌లో స్థిరపడిన కామేష్ చాడ అన్నారు. గురువారం ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డిని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యూకేలో గ్లోబల్ క్లాడ్ ఎక్స్ఛేంజ్ గ్లోబల్ హెడ్‌గా పని చేస్తున్న కామేష్ మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాలంలో ఏయూ సాధించిన అభివృద్ధి, ప్రధానంగా నూతన కోర్సులను ప్రారంభించడం, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన రంగాలలో పని చేస్తున్న విధానాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏయూ పూర్వ లైబ్రేరియన్ ఆచార్య జనార్దనరావు, కమాండెంట్(రిటైర్డ్) ప్రసాదరావు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్సిడీ కోసం సర్వే

తాటిచెట్లపాలెం: జీవీఎంసీ 45వ వార్డు తాటిచెట్లపాలెం దరి ఏఎస్సార్ నగర్‌లోని టిడ్కో గృహ సముదాయంలో నివసిస్తున్న వారి ఇళ్లను గురువారం ఏపీఈపీడీసీఎల్ పర్యవేక్షక ఇంజినీర్ ఎల్.మహేంద్రనాథ్ సందర్శించారు. ఈ ప్రాంతంలో అధికంగా నివసిస్తున్న చెంచు సామాజిక వర్గానికి చెందిన వారితో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీలకు అందజేసే విద్యుత్ సబ్సిడీ కోసం కుల, ఆధార్ కార్డ్ కాపీలను సెక్షన్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

వైఎస్సార్‌సీపీ గెలుపుతోనే సంక్షేమం సాధ్యం



19వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ

ఎంవీపీ కాలనీ: వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త, విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ జనం కోసం.. జనంలోనే పేరిట చేపట్టిన పాదయాత్ర గురువారం 19వ వార్డులో కొనసాగింది. ప్రజలు నీరాజనాలు అందుకుంటూ తూర్పు నియోజవకర్గంలో ఈ యాత్ర విస్తృతంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఎంపీ ఎంవీవీ 60వ రోజు 19వ వార్డులో పార్టీ వార్డు ఇన్‌చార్జి సూరాడ వెంకటలక్ష్మితో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమాన్ని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న ప్రజాకర్షక పాలనను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపుతోనే రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన సాధ్యమవుతుందన్నారు. తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గీతాంజలి మృతికి కారకులను శిక్షించాలి



ఆరిలోవలో కొవ్వొత్తుల ర్యాలీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ మహిళా నాయకులు

ఆరిలోవ: గీతాంజలి మరణానికి కారణమైన దోషులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అడ్డాల కృపాజ్యోతి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సాయంత్రం ఆరిలోవలో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. 13వ వార్డు పరిధి ఆరిలోవ కాలనీ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం నుంచి 12వ వార్డు పరిధి ఆరిలోవ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ చేపట్టారు. గీతాంజలి ఆత్మహత్యకు కారుకులైనవారిని శిక్షించాలంటూ నినాదాలు చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కృపాజ్యోతి, 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత, 15వ వార్డు కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య మాట్లాడుతూ సోషల్ మీడియాలో అసభ్యకరమైన ట్రోలింగ్‌ను అరికట్టాలన్నారు. అసభ్యకర ట్రోలింగ్‌ను తట్టుకోలేని గీతాంజలి ప్రాణాలు కోల్పోయిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మహిళా నాయకులు శిరీషా, సాగరికి, వరలక్ష్మి, జ్యోతి, పద్మజ, వెంకటలక్ష్మి, బేగం, సత్యవేని, సుజాత, పార్వతి పాల్గొన్నారు.

డాల్ఫిన్ నోస్ వద్ద పోలీసు ఔట్‌పోస్టు ప్రారంభం



పోలీస్‌ఔట్ పోస్ట్ కార్యక్రమంలో పాల్గొన్న సీపీ రవిశంకర్, నేవీ అధికారులు

సింధియా : మల్కాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని డాల్ఫిన్‌నోస్ హిల్స్ వై జంక్షన్ వద్ద పోలీస్ ఔట్ పోస్ట్‌ను నేవీ అధికారులతో కలిసి నగర సీపీ రవిశంకర్ గురువారం ప్రారంభించారు. హార్బర్ సబ్ డివిజన్‌లోని నేవీ ప్రాంతంలో గల యారాడ, లైట్ హౌస్ వంటి పర్యటక ప్రాంతాలకు చేరువలో పోలీస్ ఔట్ పోస్ట్‌ను ఏర్పాటు చేయడం వల్ల ఆ ప్రాంతంలో ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్టవేయడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టినట్టు అవుతుందన్నారు. అత్యవసర సమయాల్లో సైతం పోలీసులు అందుబాటులో ఉండేలా ఈ ఔట్‌పోస్ట్ నిర్విరామంగా పనిచేసేలా సిబ్బంది, పాటు డిస్‌ప్లే, సాంకేతిక పరికరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే ద్విచక్రవాహనాలను సైతం అందుబాటులోకి ఉంచుతామన్నారు. కార్యక్రమంలో నేవీ కమాండర్ హ్యాపీమోహన్, సచిన్ షిండే, జాయింట్ సీపీ కే.ఫకీరప్ప, డీ.సీ.పీ–2 సత్తిబాబు, హార్బర్ సబ్ డివిజన్ ఏసీపీ, మల్కాపురం సీఐ పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ సభకు రేవంత్‌రెడ్డి

సీతంపేట: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 16న స్టీల్ ప్లాంట్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఆ పార్టీ సీడబ్ల్యూసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు, ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ పి.రాకేష్‌రెడ్డి అన్నారు. ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో గురువారం విలేకరులతో వారు మాట్లాడుతూ బహిరంగ సభకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకానున్నట్టు తెలిపారు. ప్రధాని మోదీ దేశాన్ని అదానీ, అంబానీలకు ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. ఏపీలో 175 అసెంబ్లీ , 25 పార్లమెంట్ నియోజకవర్గాలకు 1,350 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గొంప గోవింద రాజులు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రామారావు, మూల వెంకటరావు, ఎల్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేంద్ర పాలనలో రైతులకు అన్యాయం

సీతంపేట: రైతుల ఛలో ఢిల్లీ కార్యక్రమానికి మద్దతుగా సెంట్రల్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ సీఐటీయూ అక్కయ్యపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సంగం ఆఫీస్ కూడలిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జోన్ కార్యదర్శి ప్రకాశరావు మాట్లాడుతూ ప్రధాని మోదీ దేశానికి అన్నంపెట్టే రైతన్నను నిండా ముంచుతున్నారని విమర్శించారు. వ్యవసాయంలో స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధర లేదంటే దేశానికి ప్రభుత్వం ఉన్నా.. లేనట్టే అన్నారు. ఓట్ల కోసమే రైతులు అన్నట్టు కేంద్ర ప్రభుత్వ వైఖరి ఉందన్నారు. కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు.

ఉత్సాహంగా ఇళ్ల పట్టాల పంపిణీ



12వ వార్డులో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందిస్తున్న కార్పొరేటర్ అక్కరమని రోహిణి



20వ వార్డు శివాజీపాలెంలో ఇళ్ల పట్టాలు అందిస్తున్న కార్పొరేటర్ ముప్పల లక్ష్మి



13వ వార్డులో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందిస్తున్న కార్పొరేటర్ కెల్ల సునీత

ఆరిలోవ: తూర్పు నియోజకవర్గంలోని 12, 13 వార్డుల్లోని జగనన్న ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాలు ఉత్సాహంగా సాగాయి. ఆయా సచివాలయాల పరిధిలోని లబ్ధిదారులకు గురువారం 12వ వార్డులో కార్పొరేటర్ రోహిణి, 13వ వార్డులో కార్పొరేటర్ కెల్ల సునీత ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల సచివాలయాల కన్వీనర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

20వ వార్డులో..

ఏయూ క్యాంపస్: జీవీఎంసీ 20వ వార్డు శివాజీపాలెంలో అర్హులైన లబ్ధిదారులకు జగనన్న ఇళ్ల పట్టాలను కార్పొరేటర్ ముప్పల లక్ష్మి అందజేశారు. గురువారం ఆమె లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పట్టాలు అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఎన్నికల ఇన్‌చార్జి ఉరుకూటి మురళి, సచివాలయం కన్వీనర్ హేమలత, కిల్లాన రాంప్రసాద్, నమ్మి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

బీచ్ రోడ్డు: నవరత్న పథకాల్లో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన అందరికీ ఇళ్లు పథకం కింద హక్కు పత్రాల(రిజిస్ట్రేషన్) పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. దీంతో లబ్ధిదారుల ముఖాల్లో వెలుగునిండాయి. జీవీఎంసీ 28వ వార్డులో కార్పొరేటర్ పల్లా అప్పలకొండ చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇల్లు హక్కు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ వార్డు ఇన్‌చార్జి పల్లా దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

- జీవీఎంసీ 22వ వార్డులో లబ్ధిదారులకు పోలీసు హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ డైరెక్టర్ పీతల గోవింద్ ఇల్లు హక్కు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



28వ వార్డులో లబ్ధిదారులకు ఇంటి హక్కు పత్రాలు అందిస్తున్న కార్పొరేటర్ అప్పలకొండ



22వ వార్డులో ఇంటి హక్కు పత్రాలను లబ్ధిదారులకు అందిస్తున్న పీతల గోవింద్

'తూర్పు'లో వైఎస్సార్‌సీపీ క్లస్టర్ కమిటీల నియామకం



విశాఖ సిటీ: విశాఖ తూర్పు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ నాలుగు క్లస్టర్ కమిటీలను నియమించింది. పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో క్లస్టర్ కమిటీలను నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ప్రకటించింది.

- క్లస్టర్–1 కమిటీ అధ్యక్షుడిగా కెళ్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా పీతల అప్పలరాజు, కన్నేటి సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.కె.జమీలా, జి.విక్టర్, మొల్లి అప్పారావు, కార్యదర్శులుగా ఎం.శ్రీను, తెలుగు కొండమ్మ, కళ్ల అప్పలరాజు, బి.వెంకట్‌రెడ్డి, ఎస్.వెంకట్, కోశాధికారిగా సర్వసిద్ధి నారాయణరావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా చుక్కా చిన్నా, ఎస్.రామకృష్ణ, పొన్నాడ నిర్మల, అరిణిపల్లి అప్పారావు, గంట్యాడ ఆదినారాయణ, సిమ్మినాయుడు, ఎరబాటి శైలజ, రేపాటి సన్యాసినాయుడు, ఆదిత్య సత్యపాల్, బి.గ్లోరీ, కొయ్య విజయలక్ష్మి, లంకా గోపాల్, జె.ధనలక్ష్మి, ఎస్.సుబ్బిరెడ్డి, ధర్మారెడ్డి అప్పారావు నియమితులయ్యారు.
- క్లస్టర్–2 కమిటీ అధ్యక్షుడిగా ఉమ్మిడి దాస్, ఉపాధ్యక్షులుగా ఎ.వి.రమణమూర్తి, పి.వి.లక్ష్మి, పీలా జశీలా, ప్రధాన కార్యదర్శులుగా వాడమోదుల గణేష్, పిల్లి సత్యవతి, బొగుపిల్లి విజయ, కార్యదర్శులుగా మద్ది లక్ష్మణ్‌రెడ్డి, పోతుల అప్పలనాయుడు, వాసుపల్లి ఎల్లాజి, జె.నీరజ్‌కుమార్, కొండబోతు శ్రీను, కోశాధికారిగా కండిపిల్లి కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా వాడమోదుల పోలారావు, నక్కన రాజు, ఓలిశెట్టి దుర్గ, ఆర్.పేరయ్య, కొశిరెడ్డి మాధవి, మైలపల్లి అప్పోజిరావు, డి.ఈశ్వరరావు, జె.వి.జి.సురేష్, సందీప్, వాసుపల్లి ఎర్రిబాబు, ఉమ్మిడి నూకరాజు, వాసుపల్లి లక్ష్మణ్, పుండు లక్ష్మీ, పి.శ్రీనివాస్‌రెడ్డి, పీలా నాగేశ్వరరావు నియామకమయ్యారు.
- క్లస్టర్–3 అధ్యక్షుడిగా ముప్పల సతీష్, ఉపాధ్యక్షులుగా కొయ్య కాశీ, తెలుగు చంద్ర, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.రమణమూర్తి, గుంటుబోయిన హరి, సంపంగి సురేష్, కార్యదర్శులుగా తెలుగు వంశీ, మున్నప్పగారి ఈశ్వరి, ఎన్.పాదరావు, డి.శ్రీనివాసరావు, ఎం.రామకృష్ణ, కోశాధికారిగా వై.కుమార్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పైలా పూర్ణ, జి.కళ, జలుమూరి నాగమణి, పైలా నాగమణి, బొడ్డు సునీత, పైలా శ్రీలక్ష్మీ, కె.జ్యోతి, కొల్లి రాము, తమ్మినేని భవాని, గుర్రల పద్మ, పి.కమల్, వేణు, రాము, శ్రీకాంత్, సతీష్‌లు నియమితులయ్యారు.
- క్లస్టర్–4 అధ్యక్షుడిగా కొండపు జగదీష్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా చొక్లంగి నాగేశ్వరరావు, గొలగాని త్రివేణి, ప్రధాన కార్యదర్శులుగా ఒ.సందీప్, వేములవలస అప్పారావు, బి.రమణ, కార్యదర్శులుగా బి.రామిరెడ్డి, బొట్టా శివ, బొడ్డేటి అచ్యుత, పైడి శ్రీను, గొర్ల నరసింగరావు, కోశాధికారిగా డి.అప్పలరాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పి.సురేష్, ఎస్.అప్పల నాయుడు, వై.ఈశ్వరరావు, ఎం.శ్రీనివాస్‌రెడ్డి, టి.రాజు, ఎస్.ఖద్దుభాషా, కె.సురేష్, నాయుడు కోటి, టి.శ్రీను, కె.వెంకటరావు, వి.అనీల్ కుమార్, దాసరి స్వాతి, రమారెడ్డి, యల్లపు విజయ, ఎండీ ఆలీ అబ్బాస్ నియమితులయారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆరిలోవ: విమ్స్ సబ్ స్టేషన్ 33/11 కేవీ పరిధిలో విద్యుత్ విభాగం అధికారులు మరమ్మతులు చేపట్టనుండటంతో శుక్రవారం పలు ప్రాంతాలలో సరఫరాకు అంతరాయం కలగనుంది. విశాలాక్షినగర్, రెవెన్యూ కాలనీ, కైలాసగిరి రోడ్డు, బీఎస్ఆర్ నగర్, తోటగరువు, హనుమంతవాక ప్రాంతాలలో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఈపీడీసీఎల్ జోన్–3 ఈఈ పి.శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా ప్రాంతాలలో వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.